# PM holds All Party Meeting to discuss situation in India-China border areas

June 19, 2020

## భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లో పరిస్థితిపై చర్చించేందుకు అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించిన పీఎం

జూన్ 19, 2020

**లద్దాఖ్‌లో మన 20 మంది వీర సైనికులు మహోన్నతమైన త్యాగం చేశారు అయితే మన మాతృభూమి వైపు కన్నెత్తి చూసే సాహసం చేసిన వారికి ఒక గుణపాఠం కూడా నేర్పారు:పీఎం**
**మన భూభాగంలోకి ఏ ఒక్కరూ అడుగుపెట్టలేదు అదేవిధంగా మన ఏ ఒక్క పోస్టును కూడా ఎవరూ స్వాధీనం చేసుకోలేదు: పీఎం**
**భారత్ ఎప్పుడూ శాంతి, స్నేహాన్నే కోరుకుంటుంది, అయితే సార్వభౌమాధికారాన్ని నిలబెట్టుకోవడం కూడా ప్రథమ కర్తవ్యం: పీఎం**
**తగిన అన్ని చర్యలూ తీసుకోవడానికి మన సాయుధ దళాలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చాం: పీఎం**
**మన సరిహద్దులను మరింత భద్రంగా మలచడం కోసం సరిహద్దు ప్రాంత మౌలికసదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది: పీఎం**
**జాతీయ భద్రత కోసం తగిన చర్యలన్నీ తీసుకుంటున్నాం అలాగే మౌలికసదుపాయాల నిర్మాణం వేగవంతంగా చేపట్టడాన్ని కొనసాగిస్తాం: పీఎం**
**ప్రభుత్వంతో కలసికట్టుగా నిలబడతామని మరియు పీఎం నాయకత్వంపై విశ్వాసాన్ని ఉంచేందుకు రాజకీయ పక్షాల నాయకులంతా నిబద్ధతను వ్యక్తం చేశారు.**

భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితిపై చర్చించేందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేడు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**సాయుధ దళాల పరాక్రమం...**

మన సరిహద్దులను కంటికిరెప్పలా కాపాడుతున్న సైనికులకు ఇప్పుడు మనమంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందని, అలాగే వారి ధైర్య సాహసాలపై పూర్తి విశ్వసాన్ని ఉంచాలని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. ఈ అఖిల పక్ష

సమావేశం ద్వారా దేశం యావత్తూ అమర సైనికుల కుటుంబాలకు అండగా ఉందన్న భరోసా కల్పించాలని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సమావేశం ప్రారంభం కాగానే, ప్రధాని వివరణ ఇస్తూ మన భూభాగంలోకి ఏవ్వరూ ప్రవేశించలేదని, అలాగే మన ఏ ఒక్క పోస్టును కూడా స్వాధీనం చేసుకోలేదని స్పష్టం చేశారు. లద్దాఖ్‌లో మన 20 మంది వీర సైనికులు మహోన్నతమైన త్యాగం చేశారని అయితే, మన మాతృభూమి వైపు కన్నెత్తి చూసే ధైర్యం చేసిన వారికి తగిన గుణపాఠం నేర్పారని ఆయన చెప్పారు. ఈ దేశం వారి పరాక్రమం మరియు త్యాగాలను ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది.

ఎల్ఏసీ వద్ద చైనా దుందుడుకు చర్యలపై దేశం యావత్తూ బాధ మరియు కోపంతో రలిగిపోయిందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. మన సాయుధ దళాలు దేశాన్ని భద్రంగా ఉంచేందుకు శాయశక్తులా పాటుపడుతున్నారని నాయకులకు ఆయన భరోసానిచ్చారు. బలగాల మోహరింపు, చర్య లేదా ప్రతి చర్య ఏదైనా కానీ, భూ, సముద్ర, వాయు మార్గాలన్నింటిలోనూ మన దళాలు దేశ రక్షణ కోసం తగిన చర్యలన్నీ తీసుకుంటున్నాయి. మన మాతృభూమిలో ఒక్క అంగుళం వైపు కూడా కన్నెత్తి చూసే సాహసం ఎవ్వరూ చేయలేనంత సామర్థ్యాన్ని మన దేశం ఇప్పుడు కలిగి ఉందని ఆయన ఉద్ఘాటించారు. నేడు భారతీయ బలగాలు అన్ని సెక్టార్ల వ్యాప్తంగా కదలగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మరోపక్క, తగిన చర్యలన్నీ తీసుకోవడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛనివ్వడంతో పాటు, దౌత్య వ్యూహాల ద్వారా భారత్ తన సత్తా ఏంటో చైనాకు స్పష్టంగా తేల్చిచెప్పింది.

**సరిహద్దు మౌలికసదుపాయాల పెంపు...**

భారత్ ఎప్పుడూ శాంతి మరియు స్నేహాన్నే కోరుకుంటుందని, అయితే సార్వభౌమాధికారాన్ని నిలబెట్టుకోవడం కూడా ప్రథమ కర్తవ్యమని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. మన సరిహద్దులను మరింత భద్రంగా మలచడం కోసం సరిహద్దు ప్రాంత మౌలికసదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఆయన తెలియజేశారు. యుద్ధ విమానాలు, అధునాతన హెలికాప్టర్లు, క్షిపణి రక్షణ వ్యవస్థలు మరియు మన దళాలకు ఇతరత్రా అవసరాలన్నీ అందుబాటులో ఉండేలా కూడా సదుపాయాన్ని కల్పిస్తున్నాం. తాజాగా అభివృద్ధి చేసిన మౌలికసదుపాయాల ద్వారా, ఎల్ఏసీ వద్ద గస్తీ సామర్థ్యాన్ని కూడా పెంచామని ఆయన పేర్కొన్నారు. తద్వారా ఎల్ఏసీ వద్ద పరిణామాలను మరింత మెరుగ్గా తెలుసుకోగలుగుతున్నామని, పర్యావసానంగా మరింత మెరుగైన పర్యవేక్షణ మరియు ప్రతిస్పందనకు వీలవుతోందని చెప్పారు. ఘర్షణ వాతావరణం

నెలకొన్న ప్రసుత తరుణంలో మన సైనికులు గతంలో చడీచప్పుడు కాకుండా జరిగే కదలికలను సైతం ఇప్పుడు గుర్తించగలుగుతున్నారు. సమర్థవంతమైన మౌలికసదుపాయాల కల్పనతో, కఠినతరమైన ప్రదేశాల్లో సైతం జవాన్లకు సామగ్రి ఇంకా నిత్యావసరాల సరఫరా అనేది సులభతరం అమతుందని ఆయన ప్రధానంగా ప్రస్తావించారు.

దేశం మరియు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాన మంత్రి తేల్చిచెప్పారు మరియు వాణిజ్యం, కనెక్టివిటీ లేదా ఉగ్రవాద నిర్మూలన ఇలా ఏ విషయంలోనైనా సరే ప్రభుత్వం విదేశీ ఒత్తిళ్లను ఎల్లప్పుడూ తట్టుకొని నిలబడిందని తెలిపారు. జాతీయ భద్రత మరియు తగిన మౌలికసదుపాయాల నిర్మాణానికి అవసరమైన చర్యలన్నీ తీసుకుంటామని, వేగవంతంగా కొనసాగేలా చూస్తామని ఆయన హామీనిచ్చారు. మన సరిహద్దులను పరిరక్షించుకోవడంలో సాయుధ దళాల సామర్థ్యం గురించి నాయకులకు భరోసా ఇచ్చారు అలాగే తగిన చర్యలన్నీ తీసుకోవడానికి వీలుగా వారికి పూర్తి స్వేచ్ఛనిచ్చామని ప్రధాని పేర్కొన్నారు.

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాలను దేశం ఎన్నటికీ మరువజాలదని అన్నారు. సరిహద్దు నిర్వహణపై భారత్ మరియు చైనాల మధ్య ఒప్పందాలకు సంబంధించిన ముఖచిత్రాన్ని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా. ఎస్.జైశంకర్ అందించారు. ఈ ప్రాంతానికి సంబంధించి 1999లో కేబినెట్ గుర్తించి మరియు ఆమోదించిన సరిహద్దు ప్రాంతాల్లో మౌలికసదుపాయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా 2014లో ప్రధాన మంత్రి ఇచ్చిన ఆదేశాల గురించి తెలియజేశారు. అలాగే తాజా పరిణామాలపై వివరాలను కూడా వెల్లడించారు.

**రాజకీయ పార్టీల నాయకుల వ్యాఖ్యలు**

లద్దాఖ్‌లో మన సాయుధ దళాలు చూపిన ధైర్యసాహసాలను రాజకీయ పార్టీల నాయకులు కొనియాడారు. ప్రస్తుత అత్యవసర సమయంలో ప్రధాన మంత్రి నాయకత్వంపై వారు విశ్వాసాన్ని ప్రకటించారు అలాగే ప్రభుత్వానికి అండగా నిలబడటంలో నిబద్ధతను వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కోవడంపై వారు తమ అభిప్రాయాలు మరియు ఆలోచనలను కూడా పంచుకున్నారు.

గౌరవనీయ మమతా బెనర్జీ మాట్లాడుతూ, తమ పార్టీ ప్రభుత్వానికి సంఘీభావంగా దృఢమైన వెన్నుదన్నుగా నిలబడుతుందని పేర్కొన్నారు. పార్టీలు, నాయకుల మధ్య ఎలాంటి విభేదాలు లేవని, ఇతర దేశాల విచ్ఛిన్నకర చర్యల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ అనైక్యతకు

తాముండకూడదని శ్రీ నితీష్ కుమార్ వ్యాఖ్యానించారు. ప్రధాన మంత్రి నాయకత్వంలో సురక్షితంగా ఉన్నామన్న భావన దేశంలో నెలకొందని శ్రీ చిరాగ్ పాశ్వాన్ చెప్పారు. ప్రధాన మంత్రిని ప్రశంసించిన శ్రీ ఉద్ధవ్ థాకరే, దేశం యావత్తూ ఒక్కతాటిపై అలాగే ప్రధానికి వెన్నుదన్నుగా నిలబడిందని పేర్కొన్నారు.

గౌరవనీయ సోనియా గాంధీ మాట్లాడుతూ, వివరాల గురించి ఇప్పటికీ నాయకుల్లో సందిగ్ధత నెలకొందని వ్యాఖ్యానించారు. అలాగే నిఘా నివేదికలు మరియు ఇతరత్రా అంశాల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సైనికులు ఆయుధాలను తీసుకెళ్లారా లేదా అనే అంశాలు అంతర్జాతీయ ఒప్పందాల ప్రకారం నిర్ణయించబడుతుందని శ్రీ శరద్ పవార్ నొక్కిచెప్పారు అలాగే ఇలాంటి విషయాల్లో దాగిఉన్న సున్నితమైన అంశాలను పార్టీలన్నీ గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఈశాన్య భారత్‌లో మౌలికసదుపాయాలపై ప్రధాన మంత్రి దృష్టిపెట్టారని, ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలని శ్రీ కన్రాడ్ సంగ్మా పేర్కొన్నారు. రాజకీయాలకు ఇది సమయం కాదని గౌరవనీయ మాయావతి వ్యాఖ్యానించారు. అదేవిధంగా ప్రధాన మంత్రి ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దానికి తాము అండగా నిలుస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ అంశంలో ప్రధాన మంత్రి తాజా ప్రకటనను శ్రీ ఎం.కె. స్టాలిన్ స్వాగతించారు.

ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్న నాయకులకు ప్రధాన మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.

**న్యూఢిల్లీ**
**జూన్ 19, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.